క్లుప్తంగా

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రామారెడ్డి: పేదలకు మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో చంద్ర శేఖర్ సిబ్బందికి సూచించారు. బుధ వారం ఆయన రామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. అనంతరం సబ్ సెంటర్‌కు వెళ్లి ఆశలకు, ఏఎన్ఎంలకు నార్మల్ డెలివరీలు పెరిగే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది భీం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఉపయోగించుకోండి



రాజంపేట: నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఎంపీడీవో బాలకిషన్ సూచించారు. మండలంలోని అన్నారం, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలను ఆయన సందర్శించారు. వచ్చే హరిత హరితహారానికి నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

పంట మార్పిడిపై 27న రైతు సదస్సు



నస్రుల్లాబాద్: పంట మార్పిడి, ముందస్తు వరి నాట్లకు సంబంధించి అవగాహన కల్పించేందుకు మండలంలోని నెమ్లి గ్రామం శ్రీ శిరిడీ సాయి ఆలయం కల్యాణ మండపంలో 27న రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో రాజాగౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఏడీఏ వినయ్ కుమార్, నాయకులు మాజీద్ ఖాన్, భగవాన్‌రెడ్డి, హన్మండ్లు, రాము, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

28న ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటన



లింగంపేట: మండల కేంద్రమైన లింగంపేటలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు 28న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేయనున్న సభాస్థలిని బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట జెడ్పీటీసీ శ్రీలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, నాయకులు నహీం, ముదాం సాయిలు, సిద్దారెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రాజయ్య, నరహరి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు



కామారెడ్డి అర్బన్: పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన బాల సదన్ విద్యార్థులను ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నరాల వెంకట్‌రెడ్డి అభినందించారు. బుధవారం స్థానిక బాలసదన్‌లో సామాజిక ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, సామాజిక ఆశయ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, ప్రతినిధులు కిషన్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సంఘాలు మరింత అభివృద్ధి చెందాలి

తాడ్వాయి: అర్హులైన సంఘాలకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని ఐకేపీ ఏపీయం రవీందర్ అన్నారు. తాడ్వాయిలో సమాఖ్య అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న శ్రీనిధి, బ్యాంకు లింకేజి రుణాలు చెల్లించాలని సూచించారు. ప్రతినెల 10వ తేదీలోగా రుణాలు చెల్లించిన చెల్లించిన సంఘాలకు మాత్రమే పావులా వడ్డీ వర్తిస్తుందని పేర్కొన్నారు.

హామీకి ఏడాదిన్నర.. ఊసేలేని కళాశాల

- అమలు కాని మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి హామీ
- బీబీపేటలో ఈ ఏడాదీ విద్యార్థులకు తప్పని తిప్పలు



బీబీపేటలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రులు (ఫైల్)

బీబీపేట: మండల కేంద్రమైన బీబీపేటలో 2022 విద్యా సంవత్సరం నుంచే జూనియర్ కళాశాల ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మరో మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఏడాదిన్నర దాటినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 2023 విద్యా సంవత్సరం నుంచైనా కళాశాల ప్రారంభిస్తారని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ ఏడాది కూడా కళాశాల ప్రారంభించే అవకాశాలు కన్పించడం లేదు. 2021 నవంబర్ 9న బీబీపేటలో ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించేందుకు మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి వచ్చిన సందర్భంగా బీబీపేటకు జూనియర్ కళాశాల మంజూరు చేస్తున్నట్లు వేదికలో ప్రకటించారు. 2022 నుంచే తరగతులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల భవనంలోనే జూనియర్ కళాశాల కొనసాగిస్తామని, సిబ్బందిని త్వరలోనే భర్తీ చేస్తామని కూడా చెప్పారు. దీంతో విద్యార్థులు అప్పట్లో ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ఏర్పాటు గురించి చర్యలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. జూనియర్ కళాశాల కోసం ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు సైతం వినతి పత్రం అందజేశారు. అయినా స్పందన లేదు. బీబీపేట మండలానికి చెందిన విద్యార్థులు జూనియర్ కళాశాలకు వెళ్లాలంటే దోమకొండ, కామారెడ్డికి వెళ్లాల్సిందే. బీబీపేట నుండి దోమకొండ 15 కి.మీ, కామారెడ్డి 30 కి.మీ. దూరం ఉంటుంది. సమయానికి ఆర్టీసీ బస్సులు రాక విద్యార్థులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్ బస్‌పాస్ కేవలం 30 కి.మీ. వరకు మాత్రమే అవకాశం ఉంటుంది. దీంతో కామారెడ్డికి ఆర్టీసీ బస్సు ద్వారా వెళ్లాలంటే కేవలం బీబీపేట వరకే బస్సు సదుపాయం ఉంది. తుజాల్‌పూర్, మల్కాపూర్, శేరిబీబీపేట విద్యార్థులకు కామారెడ్డి వరకు బస్‌పాస్ సదుపాయం లేకపోవడం వల్ల బీబీపేట వరకు చార్జీలు చెల్లించి బీబీపేట నుండి బస్‌పాస్ ద్వారా కామారెడ్డి చేరుకుంటున్నారు. దీంతో బస్ చార్జీలు అదనంగా చెల్లించడం, బస్‌పాస్ చార్జీలు చెల్లించడంతో విద్యార్థులపై ఆర్థికంగా భారం పడుతుంది. అంతే కాకుండా ఆడపిల్లలను పై చదువులకు కామారెడ్డి వరకు పంపించలేక చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు చదువును మాన్పిస్తున్నారు.

హామీ నిలబెట్టుకోవాలి



బీబీపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు హామీని మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి అమలు చేయాలి. వారిచ్చిన హామీని గుర్తు చేస్తూ లిఖిత పూర్వకంగా పలుమార్లు విన్నవించినా స్పందన లేదు.

–సంతోష్, బీబీపేట

ప్రభుత్వానికి నివేదిక పంపాం



బీబీపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదికను అప్పట్లోనే పంపాం. స్థానికంగా ఉన్న వసతులు, విద్యార్థుల వివరాలపై సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు అందజేశాం.

–సలాం, ఇంటర్ నోడల్ అధికారి, కామారెడ్డి

వీవోఏల సర్వీసును క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న వీవోఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ

కామారెడ్డి టౌన్: వీవోఏల సర్వీసును క్రమబద్ధీకరించాలని వీవోఏల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్. రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన వీవోఏల సమ్మెలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 18 వేల మంది వీవోఏలు శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. రూ. 3,900 ఇచ్చే గౌరవేతనంతో కుటుంబాన్ని ఏవిధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగేష్, కార్యదర్శి రాజ్‌కుమార్, సీఐటీయూ జిల్లా కన్వీనర చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు రాజనర్సు, వీవోఏలు వివరాం, బాలరాజు, రాజలింగం, అనసూయ, సరిత, రాజశేకర్, సురేందర్ పాల్గొన్నారు.

మాచారెడ్డి: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీవోఏలు బుధవారం ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. 37 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం విచారకరం అన్నారు.

వ్యర్థ పదార్థాలను నివారించాలి

భిక్కనూరు: ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న వ్యర్థ పదార్థాల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీకి మూసేయాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలు బుధవారం నాటికి 30వ రోజుకు చేరుకున్నాయి. గౌడ సంఘం సభ్యులు దీక్షలో కూర్చొన్నారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు జోగు రమేష్, నాయకులు అనిల్‌కుమార్, దుబ్బరాజం సంఘీబావం ప్రకటించారు. దీక్షలో గౌడ సంఘం నాయకులు సిద్ధగౌడ్, శివానందగౌడ్, సంతోషగౌడ్, రవీందర్‌గౌడ్, సిద్ధగౌడ్, చింతమడక సిద్ధగౌడ్, కిషన్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, శివరామగౌడ్, నారాగౌడ్, బూరి లింగాగౌడ్, కర్రెంక సంతోషగౌడ్, కిష్టగౌడ్, రాపర్తి వెంకటగౌడ్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని జంగమాయిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రజిత ప్రారంభించి అనంతరం ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు.

రాజంపేట: తండా ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నడిమితండా సర్పంచ్ వినోద్ అన్నారు. నడిమితండా ప్రభుత్వ పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేర్‌సింగ్, మెడికల్ ఆఫీసర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు



బీబీపేటలో విత్తనాలను పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్



తాడ్వాయిలో..



బిచ్కుందలో..

బీబీపేట: మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో బుధవారం జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి రైతులకు సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాడ్వాయి: మండల కేంద్రమైన తాడ్వాయిలో సింగిల్‌విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సిములు, ఏవో శ్రీకాంత్, డైరెక్టర్లు ధర్మారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్యాంరావు పాల్గొన్నారు.

బిచ్కుంద: జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ బాలాజీ బిచ్కుందలో రైతులకు పంపిణీ చేశారు. జీలుగ, జనుముతో భూసారం పెరగడంతో ఎరువుల ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. వైస్ చైర్మన్ యాదవరావు, డైరెక్టర్లు, సంజీవ్, శంకర్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని దేశాయిపేట్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని క్లస్టర్ ఏఈవో రాజేష్ తెలిపారు. అదేవిధంగా బీపీటీ వరి-5204 రకం విత్తనాల 25 కేజీలకు రూ.883 చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చర్యలు



నిజాంసాగర్: ఇంటింటా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావ్ సూచించారు. బుధవారం గాయత్రి షుగర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో పని చేస్తున కార్మికులు, ఉద్యోగులందరి చేత మొక్కలు నాటించారు. కార్యక్రమంలో కేన్ మేనేజర్ వెంగల్‌రెడ్డి, జనరల్ మేనేజర్ రాజాబాబు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారితోషికం వెంటనే చెల్లించాలి

బాన్సువాడ: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలైనా పేపర్ వాల్యుయేషన్‌కు సంబంధించిన పారితోషికం చెల్లించకపోవడం దారుణం అని అధ్యాపకులు పేర్కొన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో టీపీఎల్ఎఫ్ అధ్యాపకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టీపీఎల్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజ మల్లి కార్జున్‌గౌడ్ మాట్లాడుతూ పారితోషికం చెల్లించక పోతే సప్లమెంటరీ స్పాట్‌ను బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీఎల్ఎఫ్ నాయకులు గజానంద్, శ్రీనివాస్, రాజు, రవీందర్‌గౌడ్, దరియా పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

తాడ్వాయి: మద్దతు ధర కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మక్కలను విక్రయించాలని సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి రైతులకు సూచించారు. తాడ్వాయిలో బుధవారం ఆయన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింలు, ఏవో శ్రీకాంత్, రైతు బంధు కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి నర్సింలు, వైస్ చైర్మన్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్రెవార్ నగేష్ తహసీల్దార్ అనిల్‌కు వినతి పత్రం అందించారు. ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

క్రీడాకారులకు బహుమతుల అందజేత



క్రీడాకారులతో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సింధే

మాచారెడ్డి: సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా వాలీబాల్‌లో మాచారెడ్డికి చెందిన మహిళలు, పురుషుల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. వంద మీటర్ల పరుగు పందెంలో మాచారెడ్డికి చెందిన కావ్య, నవ్యశ్రీ ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుపొందారు. పురుషుల విభాగంలో తృతీయ బహుమతి అరవింద్, నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో అర్చన ప్రథమ బహుమతి సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించి బహుమతులు అందజేశారు.

మద్నూర్: డోంగ్లీ మండలంలోని మదన్‌హిప్పర్గా గ్రామానికి చెందిన నేషనల్ కిక్‌బాక్సింగ్ ప్లేయర్ శ్రీకాంత్‌ను ఎమ్మెల్యే హన్మంత్‌సింధే బుధవారం సన్మానించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో శ్రీకాంత్ సిల్వర్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజుపటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శశాంక్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితి కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నాగిరెడ్డిపేట:నాగిరెడ్డిపేట మండలంలోని మాటూర్ గ్రామ కురుమ యువ చైతన్య సమితి కమిటీని కురుమ యువ చైతన్య సమితి కమిటీ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ కురుమ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా చింతలపల్లి మల్లేష్, ఉపాధ్యక్షునిగా రాయిపల్లి ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాయిపల్లి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా చింతలపల్లి బాబు, కార్యదర్శిగా చింతలపల్లి అనిల్‌ను ఎన్నుకున్నారు. కురుమ యువ చైతన్య సమితి మండల అధ్యక్షుడు నార్ల మల్లేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కురుమ సాయిబాబ, నాయకులు మునిగేపల్లి సంగయ్య, కోడూరి దావిద్, సిద్ధూ, రమేష్, కిష్టయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు



పెద్దకొడప్‌గల్: మండలంలోని టికారం తండా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ 60 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి 10 మందికి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు పిల్లలలో ఒక్కరికి పుట్టుకతో మాటలు రాకపోవడం, వినికిడ సమస్యలు ఉన్నందున వారికి నిజామాబాద్ జనరల్ ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్జున్, ఫార్మాసిస్ట్ యాదగిరి గౌడ్, అంగన్ వాడీ కార్యకర్త గోదావరి తదితరులు పాల్గొన్నారు.

'మోడల్' ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

నాగిరెడ్డి పేట: మండలంలోని గోపాల్‌పేట మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలను బుధవారం విడుదల చేశారు. మండలంలో 220 మంది దరఖాస్తు చేసుకోగా 210మంది విద్యార్థులు పరీక్షకు హాజరైన విషయం తెలిసిందే. గోలిలింగాల గ్రామానికి చెందిన నీరుడి నవీన్‌కుమార్, క్రిష్ణవేణి దంపతుల కుమార్తె జెస్సిక మొదటి ర్యాంకు సాధించింది. పోచారంకు చెందిన విజయ్‌కుమార్, శాంత దంపతుల కుమార్తె సాన్విప్రియ రెండో ర్యాంకు సాధించారు.

బోరు బావి తవ్వకం పనులు

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డిలో నెలకొన్న నీటి ఎద్దడి నివారించేందుకు బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి బుధవారం బోరు బావి తవ్వించారు. నీటి సమస్యను పరిష్కరించిన వెంకట రమణారెడ్డిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంజీవరెడ్డి, చిన్న శంకర్, ఆకుల స్వామి మెట్టు స్వామి, ముదాం సాయిలు, బుద్ధ రవి, బాబు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



బిచ్కుంద: ఈదురు గాలులతో కూడిన వర్షానికి బుధవారం బిచ్కుందలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి కిందపడ్డాయి. కిందపడ్డ విద్యుత్ స్తంభం నుంచి మంటలు చెలరేగడంతో స్థానికులు భయంతో ఇళ్లల్లోకి పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న ట్రాన్స్‌కో సిబ్బంది అక్కడి చేరుకొని విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఆధ్యాత్మికం

రూ. 50 కోట్లతో ఆలయాల అభివృద్ధి



నస్రుల్లాబాద్: బాన్సువాడ నియోజకవర్గంలో రూ.50 కోట్లతో పలు ఆలయాలను అభివృద్ధి చేసినట్లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామం కొచ్చరిమైసమ్మ ఆలయంలో వద్ద రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న కాటేజీలకు ఆయన బుధవారం భూమి పూజ చేశారు. మైసమ్మ ఆలయానికి మెయిన్‌రోడ్డు నుంచి లింగంపల్లి తండా వరకు రూ.1.35 కోట్లతో తారురోడ్డు, రూ.40 లక్షలతో సీసీకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్కశ్రీనివాస్, నాయకులు డి.శ్రీనివాస్,రాము పాల్గొన్నారు.

ఆలయాల్లో హోమం

పెద్దకొడప్‌గల్: మండలంలోని బేగంపూర్ తండాలో జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.



నిజాంసాగర్: మండలంలోని జక్కాపూర్‌లో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల సందర్భంగా హోమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, మనోహర్, బ్రహ్మానంద రెడ్డి, గౌడ సంఘం నాయకులు జగన్‌గౌడ్, అంజాగౌడ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దైవనామ స్మరణతో మానసిక ప్రశాంతత



మాచారెడ్డి: దైవనామ స్మరణతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఇసాయిపేటలో నిర్వహించిన గంగమాత ఆలయం పునర్ నిర్మాణ పనుల పూజా కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహచారి, నాయకులు బాల్‌రాజు, నర్సింలు, రమేశ్, సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆలయ అభివృద్ధికి విరాళం

బిచ్కుంద: మండల కేంద్రంలోని గోపన్‌పల్లి చౌరస్తాలో ఉన్న అయ్యప్ప ఆలయానికి కాంగ్రెస్ నాయకులు తోట లక్ష్మీకాంత్‌రావు రూ. లక్ష విరాళం అందించారు. ఆలయంలో అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆలయ చైర్మన్ అస్పత్‌వార్ అశోక్ కుమార్‌కు ఆయన సూచించారు.

స్పీకర్‌ను కలిసిన టీఎన్జీవో సంఘం నేతలు

కామారెడ్డి అర్బన్: కలెక్టరేట్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, ప్రతినిధులు సంతోష్‌కుమార్, శాంతయ్య, శివకుమార్, స్వప్న తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు స్పీకర్‌ను సన్మానించారు.

సీడీసీ చైర్మన్‌కు సన్మానం

దోమకొండ: మండల కేంద్రంలో బుధవారం సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్యను మండల కోఆప్షన్ మెంబర్ షమ్మీ, బీఆర్ఎస్ నాయకులు నయూం, నల్లపు శ్రీనివాస్, మహమ్మద్, అమర్, అద్నాన్, పహద్, ఆదిల్, ఆసీఫ్ సన్మానించారు.

ధర్నాకు కురుమ, యాదవులు తరలిరావాలి

కామారెడ్డి అర్బన్: అఖిల భారత యాదవ మహాసభ, శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాకు కుర్మలు, యాదవులు తరలిరావాలని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎ.ప్రభాకర్‌యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఎల్లారెడ్డి: మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని మ్యాక్స్ ఇంటి దీపం అధ్యక్షురాలు భోజాబాయి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన మ్యాక్స్ ఇంటి దీపం మహాజన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటాం

రామారెడ్డి: సింగరాయపల్లి సర్పంచ్ అధిక మహేశ్వరి కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. సర్పంచ్ కుటుంబ సభ్యులకు సహాయంగా రూ. 50 వేలు కార్యకర్తల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనందభైరయ్య, చెన్నం రాజిరెడ్డి, సాయిరెడ్డి, గర్గుల్ సర్పంచు రవితేజగౌడ్ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై నేడు సదస్సు

కామారెడ్డి అర్బన్/బాన్సువాడ రూరల్: కామారెడ్డిలోని విజ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో గురువారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, బాన్సువాడ డివిజన్ నాయకులు వడ్ల శ్రీనివాస్ తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

బిచ్కుంద: మండలంలోని గోపన్‌పల్లిలో బుధవారం ఎంపీడీవో ఆనంద్ ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలందరికీ పని కల్పించాలని సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం కూలి డబ్బులు వస్తాయని తెలిపారు.

పోషకాహార లోపాలను గుర్తించాలి

కామారెడ్డి అర్బన్: తల్లులు, పిల్లల్లో పోషకాహార లోపాలను గుర్తించి అందుకు అవసరమైన ఆహారం అందించాలని బీబీనగర్ ఎయిమ్స్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలాజీ సూచించారు. బుధవారం ఆయన పట్టణంలోని లింగాపూర్ నాల్గవ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి టీచర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో దేవునిపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ వైద్య ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.